# గోసంగి

## దళిత దీర్ఘకావ్యం



ఎండ్లూరి సుధాకర్

# గోసంగి

(కృష్ణదేవరాయల కాలంనాటి దళిత దాసరిగోస)

- ఎండ్లూరి సుధాకర్

అంబేద్కర్ సాహితీ విభాగం

బొబ్బిలి

విజయనగరం జిల్లా





GOSANGI
(A Long Dalit Poem)
16th Century era

By **Yendluri Sudhakar**

Copies : 2,000

₹ **: 50/-**

© Manasa, Manognya

First Edition : 30-5-2011

Cover Page : Putla Hemalatha
Inner Title : Akbar

*For Copies :*
All Book Shops,

**Prof. Yendluri Sudhakar,** Dean
**Potti Sreeramulu** Telugu University
Rajahmundry Campus, Bommuru-533 124, E.G.Dist.,
Ph : 0883-2419322 (O) Mobile : 92466 50771
E.mail : sudhakaryendluri@gmail.com

Putla Hemalatha, M.A: (Phd.,)
86-15-4, G-1, Sri Leo Towers,
Tilak Road, Rajahmundry - 533 103.
Tel 0883 - 2445016

Printing
Mugda Offset
Sri V.S. Krishna
Rajahmundry - 0883-2435859

# గోసంగి

## అంకితం



సబ్బండ జాతులకు
నా గోసంగులకు





## గోసంగి గోస

'ఆముక్త మాల్యద' లోని 'మాలదాసరి' కథను నా పద్దెనిమిదో యేట విన్నాను. హైదరాబాదు నల్లకుంటలోని ఆంధ్రప్రాచ్యకళాశాల విద్యార్థిగా ప్రాచీన కావ్యాలు చదువుకున్నాను. నాది పండిత దృష్టి కాదు. కవితా సృష్టి మాత్రమే. మంచి కవిగా ఎదగాలని భాషమీద, భావుకత్వం మీద మమకారం పెంచుకున్నాను. తెలుగు నుడికారంపై కొంత తేనెపట్టు సంపాదించుకున్నాను. అప్పట్లో 'ఆముక్త మాల్యద' గురించి విశ్వనాథ సత్యనారాయణ గారు రాసిన ఒక వ్యాసం నన్ను విశేషంగా ఆకట్టుకుంది. అప్పటికే విశ్వనాథవారి 'వేయిపడగలు', 'ఏకవీర' చదివాను. ఆయన వచనంలోని రుచి నాకెంతో ఇష్టం.'ఆముక్తమాల్యద' కావ్యాన్ని ఆయన బనారస్ పట్టు చీరతో పోల్చాడు. 'గోసంగి' గురించి ప్రస్తావించాడు. అయితే ఆయన ఎక్కడా 'వర్ణ' ప్రస్తావన చేయలేదు. విశ్వనాథ రచనల్లో 'దళిత ప్రేమ కనబడుతుంది. కాని అది కపట ప్రేమగా భావిస్తారు విమర్శకులు. ఈ విషయంలో గాంధీజీ హరిజన ప్రేమ విశ్వనాథ దళిత ప్రేమ ఒకేలా ఉంటుంది.

ప్రాచీన సాహిత్యంలో దళిత భక్తుల్ని బాగానే గుర్తిస్తారు. కానీ సాహిత్యంలోనూ సమాజంలోను సమాన గౌరవం ఇవ్వడానికి సవర్ణులు అంగీకరించరు. అది విమర్శ రూపంలోనైనా సరే! సంస్కరణ రూపంలోనైనా సరే! కులం గురించి చెప్పుకుంటున్నప్పుడు మలం గురించి కూడా చెప్పుకోవాలి. పూర్వకాలంలోనే కాదు నిన్నమొన్నటి దాకా ఏ దళిత భక్తుడైనా పూనకంతో ఆలయ ప్రవేశం చేసి పట్టుబడితే అతడితో అతిశూద్రుల చేత 'మలశిక్ష' వేయించేవారు. ఇది 'కులశిక్ష'లో భాగం. అంతెందుకు ప్రసిద్ధ కవి 'శిఖామణి గారు' రాసిన 'వాడే అశుద్ధ మానవుడు' కవిత చదవండి. తెలుస్తుంది. రాయలు పాలించిన కర్ణాటకలో మారుమూల గ్రామాల్లో ఈ ఘోరం ఈనాటికీ గుట్టుగా జరుగుతూనే ఉంది. పాపం విదేశీ చరిత్రకారులకు, పర్యాటకులకు ఈ పాపం తెలియక పోవచ్చు. తెలిసినా ముక్కు మూసుకుని ఉండవచ్చు. లేదా వేలు వేసుకుని ఉండవచ్చు.

శ్రీమాన్ రాళ్ళపల్లి అనంత కృష్ణ శర్మగారు విమర్శకులుగా విఖ్యాతులు. వారు తమ ప్రసిద్ధ 'వేమన' వ్యాసాల్లో 'డక్కలి' వారిని 'అడవిజాతి' వారిగా పేర్కొన్నారు. అది చదివి నేను మనస్తాపం చెందాను. డక్కలి వారికి గొప్ప చరిత్ర ఉంది. అవైదిక సాంస్కృతిక

నేపథ్యం ఉంది. 'జాంబపురాణం' దక్కలిజాతి సృష్టి. సాహిత్య చరిత్రలో అష్టాదశ పురాణాల గురించి అహోరాత్రాలు ప్రసంగిస్తారు కాని 'జాంబపురాణం' గురించి పండితులెవరూ ప్రస్తావించరు. ఏ ప్రసార మాధ్యమాల్లోను ప్రస్తావన ఉండదు. మన పండిత విమర్శకులకు కుల పురాణాల పరిచయం కాని, పరిజ్ఞానం కాని ఉండకపోవచ్చు. ఒకవేళ ఉన్నా మౌనం వహించవచ్చు. మౌనం గొప్ప అలంకారం కదా!

మాన్యులు మహామహోపాధ్యాయులు వేదం వేంకటరాయ శాస్త్రిగారు 'ఆముక్త మాల్యద' కావ్యానికి అద్భుతమైన 'సంజీవనీ వ్యాఖ్య' సమకూర్చారు. అది జగద్విదితం. ఆయన 'గోసంగికి నామాంతరంగా మాలదాసరి కథగా పేర్కొన్నారు. నిజానికి అక్కడ ఉండాల్సింది 'గోసంగి కథ' అలా అని ఉంటే గొడవ వుండేది కాదు. పైగా ఈ ఉభయ కులమిత్రులు ఒక్కటేనని ఒక శ్లోకం ఇచ్చి సమర్థించుకున్నారు. నిజానికి పంచమ వర్ణంలో ఉపకులవ్యవస్థ, ఆశ్రిత కుల వ్యవస్థ అత్యంత దృఢంగా ఉంటుంది. ఎవరి ఆచార శైలి వారిది. పద్ధతుల విషయంలో ఉద్ధతులు వీళ్ళు. దీన్నే కులం పట్టింపు అంటారు. ఈ అల్లిక అగ్రహారాల పండితులకు ఆనాడూ తెలియదు. ఈనాడూ తెలియదు. ఇది నింద కాదు, నిజం. పండితులకు వేద పరిజ్ఞానం ఉంటుంది. కాదనం. కాని వాడ పరిజ్ఞానం ఉండదు. ఊరు దాటి ఏనాడు వెలివాడలవైపు దృష్టి సారించరు. వెలిమనుష్యుల గురించి, వారి కళల గురించి తెలుసుకునే ప్రయత్నం కూడా చేయరు. ఈ పని తెలుగు సాహిత్యంలో సాహసించి ఇద్దరే ఇద్దరు చేశారు. ఒకరు కృష్ణదేవరాయలు. మరొకరు వేమన. కృష్ణదేవరాయలు చాలా స్పష్టంగా 'గోసంగి' కులాన్ని గుర్తిస్తే 'వేదం' వారు దాన్ని మాలశబ్దం'గా మార్చేశారు. అంతేకాదు కృష్ణదేవరాయలు వారు 'గోసంగి'ని 'మహాత్ముడి'గా గౌరవిస్తారు.

అయితే ఒక అంగుళమంత వాక్యాన్ని తన వ్యాఖ్యానంలో వేదం వారు గుర్తించలేదు. మహాత్ముడిని పక్కనపెట్టేశారు. ఏ చర్చకూ తావియ్యలేదు. ఒక్క వేదం వారే కాదు. ఇప్పటిదాకా 'ఆముక్తమాల్యద' ప్రబంధం' మీద ఎవరు వ్యాసం రాసినా ఉపన్యాసం చేసినా 'మహాత్మ' అంశాన్ని కనీసం ప్రస్తావించరు. ఈ మధ్యకాలంలో వచ్చిన ఆచార్య తుమ్మపూడి కోటీశ్వరరావు గారి 'ఆముక్తమాల్యద' వ్యాఖ్యానంలో కూడా ఇదే జరిగింది. ఇకపై చరిత్రలో ఇలా జరగకూడదనే ఇంగిత జ్ఞానమే ఈ దీర్ఘకావ్యం పుట్టడానికి కారణం.

అంతేకాదు చరిత్రలో మరుగున పడిన మట్టిలోని మాణిక్యాల్లాంటి మనుష్యుల చరిత్ర బయటికి రావాలి. ఇంకా ఈ సమాజంలో ఓటుహక్కు, కూటిహక్కు, ఒక గూటిహక్కు





కూడా లేని సంచార జీవులకు సముచిత స్థానం కావాలి. ఎప్పుడు మాలమాదిగల చర్చలేనా? యాభైతొమ్మిది దళిత కులాల్లో దాగివున్న మిగతా యాభైఏడు అతిదళిత కులాల మాటేమిటి! సాహిత్యంలో, సమాజంలో వారి చోటేమిటి?

అస్తిత్వవాద, ప్రాంతీయవాద నేపథ్యంలో గోసంగులకూ, దక్కలి వాళ్ళకు ఇంకా ఇలాంటి వారికి ఎలాంటి న్యాయం జరగాలి? అనేది ఇప్పుడు మనముందున్న ప్రశ్న, సాహిత్యంలో సమాజం ప్రతిబింబిస్తుందనిఅంటారు కదా! ఈ వాక్యం తెలుగు సాహిత్యానికి వర్తిస్తుందా? మన కవులూ, మన కళాకారులూ, మన మేధావులూ, మన రచయితలూ, మన పాలకులూ, తమ కలాల్ని, తమ గళాల్ని ఆ దిశవైపు మళ్ళించే కాలం వస్తుందా? అతి దళిత కులాల సాధికారత ఫలిస్తుందా? ఫలించాలనే నా అక్షర ప్రయత్నం. ఈ రకమైన ఆలోచనలకు ప్రాతిపదిక డా॥బాబాసాహెబ్ అంబేద్కర్ గొంతుక. నాలోని భావజాలానికి అంబేద్కర్ దృక్పథమే దిక్సూచి. అదే దళిత చైతన్యం. ఆ చైతన్యానికి సాక్షర రూపమే ఈ 'గోసంగికావ్యం'.

లక్షలాది గోసంగుల ఉసురు శ్రీకృష్ణ దేవరాయల రాజ్యానికి సోకిందేమో! అ తర్వాత వచ్చిన రాయల వారి వారసుల రాజభవనాల గోడలమీద క్రీస్తు చిత్రవర్ణ పటాలు అలంకరింపబడడం గమనించివలసిన అంశం. అ తర్వాత జరిగిన పరిణామాలు చరిత్రకు తెలియనివి కావు.

'గోసంగి' ఏళ్ళ తరబడి నన్ను వెంటాడుతూనే ఉన్నాడు. నా గుండె గుడిముందు నిలబడి గొంతెత్తి కన్నీటి పాటలు పాడుతునే ఉన్నాడు. రాతి గుండె దేవుడిలా నేను కూడా కదలలేక పోయాను. మెదలలేక పోయాను. అంబేద్కర్ నాలో ఆ చలనం కలిగించాడు. దళిత జ్వలనం రగిలించాడు. ఈ మాత్రం కావ్యం రాయడానికి యాభైయేళ్ళ వయస్సు రావడం నన్ను నేను క్షమించుకోలేని నేరంబద్ధకం నా లక్షణం – స్పందించలేను తక్షణం. ఇది దళిత సాహిత్యానికి, కవులకు కూడా వర్తిస్తుంది. చేదు నిజం చెప్పక తప్పదు. మింగక తప్పదు.

నేను పనిచేస్తున్న తెలుగు విశ్వవిద్యాలయం సాహిత్యపీఠంలో ఒక్క 'గోసంగి' కాని ఒక్క 'దక్కలి' కులస్థుడు కాని ఒక్క 'చచ్చర' (పాకీ) విద్యార్థి కాని యమ్.ఏ తెలుగులో చేరలేకపోవడం నా అధ్యాపక జీవితంలో విషాదం. ఆ జాతుల్లోంచి ఏ ఒక్కరూ సాహిత్యరంగంలో ప్రవేశించక పోవడం ప్రసిద్ధులు కాకపోవడం నన్ను

నిలువెల్లా క్రుంగదీస్తూ ఉంటుంది. నాకు దేవుడి కాళ్ళు కడగడం కంటే కూడా గోసంగుల కాళ్ళు కడిగి ఈ కావ్యం అంకితమియ్యడం గొప్పగా ఉంటుంది.

ఇంతకు ముందునేను 'దక్కలి పిల్ల' అనే కవిత రాశాను. తెలుగులో వచ్చిన తొలి 'దక్కలి కులకవిత'గా అది గుర్తింపుపొందింది. ఇప్పటికీ చాలామందికి ఇలాంటి వారు ఉంటారని తెలియదు. వాళ్ళేమి తింటారో కూడా తెలియదు. ఈ గ్లోబలైజేషన్ యుగంలో ఇదంతా ట్రాష్ అని కొట్టేసిన వాళ్ళని, మొండిగా వాదించే పిడివాదుల్ని, నయా ఇంగ్లీషు వలస వాదుల వారసుల్ని చూశాను. ఇలాంటి వారిని ఉద్దేశించిచే కాబోలు మహాకవి జాషువా తన 'గబ్బిలం' కావ్యంలో నా కన్నీటి కథను అర్థంచేసుకోవడానికి ఆర్ద్ర హృదయం కూడా అవసరంఅన్నాడు. ఇక్కడే ఒక మాట చెప్పుకోవాలి. నేను కృష్ణదేవరాయల 500 పట్టాభిషేక మహోత్సవాలలో 'గోసంగి' రాశాను. గుఱ్ఱంజాషువా గారు కూడా కృష్ణరాయలవారి నాలుగువందల యేండ్ల పట్టాభిషేక సందర్భాన్ని పురస్కరించుకొని ఖండకావ్యం ఒకట్లో అపురూపమైన పద్యాలు రాశారు. తాను ఆ కాలంలో పుట్టలేదని పుట్టి ఉంటే రాయల వారి ఆస్థానంలో తనకు చోటు దక్కేదని ఆత్మవిశ్వాసంతో చెప్పుకున్నారు.

'గోసంగి'ని అర్థంచేసుకోవాలంటే గుఱ్ఱంజాషువాగారు చెప్పిన ఆర్ద్ర హృదయం కావాలి. కొంత తడి వుండాలి. అలాంటి గొప్ప మనసున్న 'పాఠక దేవుళ్ళు' ఏ వర్ణమైతేనేమి? ఏ వర్గమైతేనేమి? వాళ్ళే సహృదయులు. ఇక విష హృదయులు ఎప్పుడూ ఉంటారు. ఉండాలికూడా! వాళ్ళు ఉన్నప్పుడే అమృతం విలువ, పాల విలువ తెలుస్తుంది. నేను ఏ కావ్యం రాసినా, కొత్తగా ఏం చెప్పినా నామీద రాళ్ళు వేయడానికి సిద్ధంగా ఉండేవారితో కరచాలనం చేయడం నాలోని కవి స్వభావం. రాళ్ళు విసిరితే నామీద విసరండి కాని'గోసంగి'మీద విసరకండి. అతని శిరస్సు చుట్టూ గొప్ప పరివేష మండలముంది. ఆ కాంతి ముందు శిరస్సు వంచి సాష్టాంగ పడి నమస్కరించండి. తరతరాల తాతముత్తాతలు చేసిన వర్ణదోషాలు పరిహరిపంపబడతాయి. ఇదే 'గోసంగి కావ్యానికి ఫలశ్రుతి' 'గోసంగి గోస'కు పరిష్కృతి.

రాజమండ్రి. పాఠక జనవిధేయుడు
ది. 25-5-2011

**ఎండ్లూరి సుధాకర్**





# కృతజ్ఞతలు

ఈ దీర్ఘ కావ్యాన్ని నేను 3-7-2010 నాడు సాయంత్రం 4 గం॥లకు మొదలు పెట్టి రాత్రి ఎనిమిది గంటలకు పూర్తిచేశాను. కొన్ని వేల వాక్యాలు అల్లుకున్నాను. కొన్ని వందల పాదాలకు కుదించుకున్నాను. అదే రాత్రి ఆంధ్రజ్యోతి దినపత్రికకు ఫ్యాక్స్ చేశాను. 5-7-2010 నుండి శ్రీకృష్ణదేవరాయల వారి పంచశతి పట్టాభిషేక మహోత్సవాలు ప్రారంభమవుతాయి. అదేరోజు సోమవారం ఆంధ్రజ్యోతి 'సాహిత్య వేదిక'లో సగం పేజీ అంతా ఈ కావ్యాన్ని అచ్చువేశారు. ఇది 'గోసంగి' గొప్పదనం. దాన్ని గుర్తించి ధైర్యంగా ప్రచురించిన సంపాదకులు శ్రీ కె. శ్రీనివాస్‌గారికి వారి బృందానికి, నిండు కైమోడ్పులు.

ఈ కావ్య రచన 'ఆంధ్రజ్యోతి'లో వచ్చినా గ్రంథ రూపంలో అచ్చయినా అంతా ఒక యుద్ధ ప్రాతిపదికలా జరిగిపోయింది. 'కవి సమయం'లో జరిగిన తప్పిదాలకు నేను బాధ్యుణ్ణి. ఈ కావ్యంలో గొప్పదనం అంతా గోసంగిదే.

చద్దికి మూడింతలు ఊరగాయ అన్నట్లు ఈ పుస్తకానికి బరువైన పీఠిక సమకూర్చిన ప్రముఖ'కవి'మర్శకులు సీతారాం గారికి ఎంతో శ్రద్ధతో అచ్చుతప్పులు సవరించిన పండితకవి శ్రీ సన్నిధానం నరసింహశర్మగారికి కృతజ్ఞతలు

'గోసంగి ప్రచురణలు' స్థాపించిన నల్లగొండ మిత్రులకు, గోసంగులపై Ph.D చేస్తున్న ప్రముఖకవి వేముల ఎల్లయ్య గారికి ధన్యవాదాలు.

ఈ పుస్తకం రావడానికి ప్రధాన కారకులు, ప్రేరకులు, బొబ్బిలి వీరులు, దళిత సహోదరులు, 'అంబేద్కర్ సాహితీ విభాగం' కన్వీనర్ శ్రీ సోరుసాంబయ్య గారు, సీనియర్ జర్నలిస్ట్, శ్రీ బొద్దాన అప్పారావు గారు, వీరికి ధన్యవాదాలు. నాలోని అంబేద్కర్ స్ఫూర్తిని, మూలనివాసీయుల చైతన్యాన్ని పదునుపెట్టించే శ్రీ కాకిమాధవరావు, శ్రీ ఎ.విద్యాసాగర్, శ్రీ యల్. వందన కుమార్, శ్రీ ఎ.భరత్‌భూషణ్, శ్రీ డొక్కా మాణిక్య వరప్రసాద్, శ్రీ గంగాధర్ మల్లే, శ్రీ గద్దం ఎలిషా, శ్రీ నల్లా సూర్యప్రకాశ్, శ్రీయుతులు లాలయ్య, శ్రీ నక్కపల్లి శామ్యూల్, శ్రీ నల్లా గంగాధర్, శ్రీ కృపాకర్ మాదిగ, శ్రీ ఎరగుంట్ల భారవి, శ్రీ పొన్నెకంటి శశికిరణ్, శ్రీ బొంత అర్జునరావు, శ్రీ సతీష్ శ్రీ విల్సన్ సుధాకర్, శ్రీ 'సమాంతర వరుణ్‌కుమార్', డా॥స్వరూపరాణి, (HCU) డా॥బి.రాజశేఖర్ (HCU) డా॥ యమ్.యఫ్.గోపినాథ్, శ్రీ పి.విజయ్‌కుమార్ (ONGC) శ్రీ DMR శేఖర్ (ONGC) డా॥DMR రత్నశేఖర్ (జోర్డన్) వీరందరికి నా జైభీములు, నా మప్పిదాలు. (కృతజ్ఞతలు)

# గోసంగి కవిత - పాతాళ ప్రశ్నలు

"సంగీతఫలంబున గోసంగీ సగమైన దయపొసఁగనీవే; మీన్

మ్రింగిన గ్రుక్కన్వారిధి౹ కిం గొఱంతయె? కొదయె విష్ణుకీర్తన కనినన్"

తాత్పర్యము :- ఓయీ దాసరీ! (ఈ మాటలను జాగ్రత్తగా విను) చేప మ్రింగిన గ్రుక్కెడు నీటిచే సముద్రము తక్కువ పడనట్లు ఏకదినగీత ఫలములో సగము నాకిచ్చుటచే నీ యపార హరికీర్తన ఫలము తగ్గదు; కావున దయచేసి నేనడిగిన దినగీత ఫలార్థమును నాకు ఒసంగుము. అని దాసరి గీతఫలంలో సగం ఇవ్వమని బ్రహ్మరాక్షసుడు కోరాడు.

అందుకు ఆ దాసరి చెప్పిన సమాధానం -

**ఏలా నొంచె దదేహ? మి ట్లడిగి, యెంతేబాసమేనం బలం**

**బో లీలావటు గీత కీర్తన ఫలంబో, నీయెదన్మున్నపా**

**తాళ ప్రశ్నలు మాని మే న్గొనుము; బేతాళచ్ఛలోక్తిన్ రుషం**

**దూలింపందలఁతేని, పుట్టుమతి నూతుల్ద్రవ్వ బేతాళముల్**

తాత్పర్యము :- ఓయి రక్కసుడా! నీవు నా దేహముకంటె వేఱొకటి యడుగుట సరిపడదు. మొదట నీవు నన్ను హరికీర్తనమునకు పోనిచ్చినప్పుడు నాచే చేయించుకొన్న ప్రతిజ్ఞ నాదేహము నిచ్చెదననియేగాని గానఫలమిచ్చెదననిగాదు. నీవు ఈ లోతు ప్రశ్నలు మాను, నా దేహమును పుచ్చుకొమ్ము. నీవు పిశాచ జాతికి సులభమైన ఛలవచనములచేత నాకు కోపము తెప్పించిన ఆ కోపాన నేను గీతఫలము ఇచ్చినచోఁ గొనం జూచుచున్నావా యేమి? ఆ పక్షమున బావి త్రవ్వఁగా భూతము వెలువడినట్లగునే గాని, నీ యుక్తి మాత్రము ఫలింపదు.

ప్రాచీన సాహిత్యంలో గాఢమైన పరిచయమున్నవారికి ఈ సంవాదము ఎక్కడిదో సులువుగానే స్ఫురిస్తుంది. అంతగా పరిచయం లేని వారికి ఈ సంవాదములో ఒక దాసరి, ఒక రాక్షసుడున్నారని అర్థమవుతుంది. వారి మధ్య ఒక ఒప్పందం ఉందని తెలుస్తుంది. బ్రహ్మరాక్షసుడికి దాసరి మాట ఇచ్చాడని, ఆ మాట ప్రకారమే తన దేహాన్ని భక్షించ వలసిందిగా రాక్షసుడిని దాసరి అడుగుతున్నాడని బోధపడుతుంది. అయితే ఆ రాక్షసుడు దాసరి దేహాన్ని కాక సంగీతఫలాన్ని కోరుతూ ఉన్నాడని, అందుకాదాసరి అంగీకరించడంలేదని కూడా తేలికగానే గ్రహింపుకొస్తుంది. ఈసంవాదము శ్రీకృష్ణదేవరాయలు రచించిన 'ఆముక్తమాల్యద'





అనే ప్రౌఢ ప్రబంధములోది. ఆరవ ఆశ్వాసములోని 'మాలదాసరికథ' గా ప్రసిద్ధమైన ఉపాఖ్యానం లోది. ఈ ప్రబంధానికి ఆంధ్రమల్లినాథ సూరిగా ప్రసిద్ధిపొందిన వేదము వేంకట రాయశాస్త్రి 'సంజీవని' పేరిట వ్యాఖ్యానం రాశారు. వేదము వారి వ్యాఖ్యానము 1927లో ప్రథమ ముద్రణ పొందింది. 1964లో ద్వితీయ ముద్రణను వేదము వేంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్స్, 4, మల్లికేశ్వరస్వామి గుడి సందు, లింగశెట్టి వీథి, మదరాసు-1 వారు అందించారు. వెల 30 రూపాయలు. పైన ఉదహరించిన పద్యతాత్పర్యం యథాతథంగా వేదం వారి వ్యాఖ్యానం నుండి గ్రహించిందే.

'వర్తమానకవి,' 'కొత్తగబ్బిలం అందించిన కవి,' 'వర్గీకరణకవి,' 'నల్లద్రాక్షపందిరి'కవి 'ఆటాజనిగాంచెకవి' 'జనరంజక ప్రసంగి' అంతిమంగా దళితచేతన గల కవి ఎండ్లూరి సుధాకర్ 'గోసంగి' పేరిట ఒక దీర్ఘకవితను రాసి ఆంధ్రజ్యోతి దినపత్రిక 'వివిధ' సాహిత్య పేజీలో 5-7-2010 న ప్రచురించారు. దీనిని ఆయన 'కృష్ణదేవరాయల కాలంనాటి దళిత దాసరి గోస' అన్నారు. ఆ ముక్తమాల్యదకు 'సంజీవని' వ్యాఖ్యకూర్చిన వేదము వేంకటరాయశాస్త్రి గోసంగికథను మాలదాసరికథగా పేర్కొన్నారు. ఈ కవితను ప్రచురించే సందర్భంలో నిమ్నటిప్పణి (లఘుటిప్పణికాదు)లో ఒక వివరణ ఇచ్చారు "శ్రీ కృష్ణ దేవరాయలు తన 'ఆముక్తమాల్యద' ప్రబంధం ఆరవ ఆశ్వాసంలో 'గోసంగి' కులాన్ని మొదటిసారి గుర్తించాడు 'మహాత్మా' అని సంబోధించాడు. కృష్ణదేవరాయలు తన విజయయాత్రలో భాగంగా తెలంగాణలో విస్తృతంగా పర్యటించాడు. ఇక్కడే రాయలవారు 'గోసంగి'ని చూసి ఉంటాడు. లేదా ఆ కులంపేరు విని ఉంటాడు. 'మాలదాసరి కథ' వేదం వేంకటరాయశాస్త్రి ఆముక్తమాల్యద వ్యాఖ్యానంలో చేసిన కల్పన. మూలంలో 'మాల' శబ్దం ఎక్కడా లేదు. రాయలువారు ప్రయోగించలేదు. గోసంగులు ప్రత్యేక అస్తిత్వం ఉన్న పౌరాణిక దళితులు"- అని పేర్కొన్నారు. ఈ గోసంగి కథ ఆధారంగా సుధాకర్ తెలుగు సాహిత్యంలో అందునా ప్రబంధయుగ సాహిత్యానికి సంబంధించి నంతవరకు 'పాతాళ ప్రశ్నలు' వేస్తున్నారు. కొత్తనూతులు తవ్వలేదు కానీ, 16వ శతాబ్దపు సాహిత్యపు బావుల పూడిక తీయడానికి సంకల్పించు కున్నారు. ఈ పూడికతీతలోనూ 'కుల బేతాళాలు' కొన్ని పుట్టవచ్చు. పుట్టి ఉన్నవే దర్శనమీయవచ్చు. 'గోసంగి' కవితకు ఆధార భూతమనదగిన ఆముక్త మాల్యదను, మరి ఇతర ప్రబంధ సాహిత్యాన్ని దళితదృక్పథం నుంచి చదివి వ్యాఖ్యానించుకొని సరిచేసుకోవలసిన వాటిని గుర్తించాలని సుధాకర్ ఆశిస్తున్నట్లుగా భావించవచ్చు.

వేదం వారి దృష్టిలో‘మాలదాసరికథ’ అయినా సుధాకర్ దృక్పథంలో ‘దళితదాసరిగోస’ అయినా ఆ కథ తెలుసుకోకుండా గోసంగిని అర్థం చేసుకోవడం ఆత్మలేని దేహాన్ని తాకిచూడటమే అవుతుంది. అందువల్ల ఆ ముక్తమాల్యదలోని ఆవిష్ణుభక్తుడి కథను రేఖామాత్రంగానైనా తెలుసుకోవటం ఉత్తమం.

ఆముక్తమాల్యదకు తెలుగు పంచమహాకావ్యాలలో ఒకటిగా ప్రసిద్ధి ఉంది. ఇది కృష్ణదేవరాయల పాండిత్యప్రకర్షకు, లోకపరిశీలనా శక్తికి, రచనా వైదుష్యానికి, ఉత్కృష్ట వర్ణనా పటిమకు, విశిష్టాద్వైత తత్త్వనిరూపణకు పెట్టిందిపేరు. ఎంతటి నాస్తికుడినైనా ఆస్తికుడిగా మార్చేయగల శక్తిగలది. యామునాచార్యుల కథ, ఖాండిక్యకేశి ధ్వజసంవాదము, మన్ననారు విష్ణు చిత్తుని అనుగ్రహించుట, మత్స్యధ్వజుడు మధురాపురవర్ణన, ఋతువర్ణనలు, శాస్త్రచర్చలు, రాజనీతి, స్వమతస్థాపన, పరమత ఖండనలు మొదలైనవి ఒకదానితో ఒకటి పోటీపడినిలిచేవి. వీటికి తోడుగా గోదాదేవి ఉండనే ఉంది. ఆమె శ్రీరంగంలోని రంగనాథుని సేవించటం, గోదా శ్రీరంగనాథుల వివాహవైభవం తదితరాలతో మహత్పూర్ణమైన ఈ ప్రబంధంలోకి దళితదృక్పథంతో ఆగంతకుడిలా చొచ్చుకొచ్చాడు సుధాకర్. కథలోని దాసరిలాగా కాకుండా తనముద్రతో ప్రవేశించాడు. అయితే ఈ ఆగమనానికి ఒక సందర్భం ఉంది. కృష్ణదేవరాయల పట్టాభిషేక మహోత్సవ పంచశతాబ్ది వేడుకలు అటు కర్ణాటక ఆంధ్ర రాష్ట్రాలలో ఘనంగా జరిగిన నేపథ్యంలో, ఒకానొక ఉత్సవ ద్వారాన గేట్‌పాస్ లేకుండా అంటుగోడలున్నాయంటూ దండోరా వేస్తున్నాడు. ఆ సాహితీ సమరాంగణ చక్రవర్తినే నేరుగా అడుగుతున్నాడు.

**“నన్ను గుర్తు పట్టలేదా కృష్ణరాయా!**
**నేనయ్యా దాసరిమాలను**
**మంగళ కైశికీ రాగవేదిక మీద**
**నర్తించిన సింహక్ష్వేళను**
**నేను ప్రభూ! చర్మకారుణ్ణి**
**భూ దిగంతరాల ప్రతిధ్వనించిన**
**జంబూద్వీప ఆది స్వరాన్ని**
**శ్రీరంగధాముని ముందు**
**సంగీత స్వర సముద్ర ఘోషని**

**మంగళకైశికీ రాగ గోసంగిని”** అంటూ తనని తాను పరిచయం చేసుకుంటున్నాడు.





**ఎవరీ మాలదాసరి / దళిత దాసరి :** ఒక్కమాటలో చెపితే విష్ణుభక్తుడు. పరమభాగవతోత్తముడు. ఆముక్తమాల్యదలో ఇతని కథ ఎందుకు చెప్పవలసివచ్చిందో డా॥జి.నాగయ్య తన తెలుగు సాహిత్యసమీక్ష రెండవ సంపుటంలో ఈ విధంగా పేర్కొన్నారు. “గోదాదేవి విరహము అర్థము కాక ఆమె తండ్రియైన విష్ణుచిత్తుడు శ్రీరంగనాథునితో మొరపెట్టుకొనగా ఆయన మాలదాసరి కథను విష్ణుచిత్తునికి చెప్పినాడు. మూలమున వరాహమూర్తి భూదేవికి మాలదాసరి కథను చెప్పినట్లున్నది. భూదేవి మాలదాసరి కథలోని కైశికీగాన మహాత్మ్యము వినినది. భూదేవియే గోదాదేవిగా జన్మించినది. భూదేవి గోదాదేవి జన్మించుటకిది హేతువుగా కృష్ణరాయలు నిక్షేపించినాడు. అందువలన మాలదాసరి కథకు గోదాదేవి కథకు ఒక సంబంధమేర్పడు చున్నది. కైశికీ గానమహాత్మ్యము వివరించి అట్లే తానును స్వామిని పాడవలెనని భూదేవి గోదాదేవిగా అవతరించెనని మూలమున లేని కల్పనను కృష్ణరాయలు చేసినాడు” (తెలుగు సాహిత్య సమీక్ష–ద్వితీయ సంపుటం–పుట:33) ఆముక్త మాల్యదలో వస్త్వైక్యము లోపించిందన్న విమర్శకుల భావనను పూర్వపక్షం చేసేందుకు, ఉపాఖ్యానాలు. ప్రధానకథకు దోహదకారులుగా నిలుస్తూ గోదాదేవి శ్రీరంగనాథుల వివాహములో అంతర్భవిస్తున్నాయని నిరూపించేందుకు ఆయన పూనుకొన్నారు. అయితే చండాల, బ్రహ్మరాక్షస సంవాదము వరాహ పురాణాంతర్గతమని పేర్కొని “ఇది కూడ వైష్ణవ మతోత్కర్షను స్థాపించుట కొరకే ఆముక్తమాల్యదయందు చెప్పబడినది. విష్ణుభక్తికీర్తన ప్రభావము వలననే బ్రహ్మరాక్షసునకు కూడ పూర్వపాపవిమోచనము కలిగి విష్ణుసాయుజ్యము లభించినది” (తె.సా.స పుట : 34) అని తేల్చారు. అదేవిధంగా ఆయన “మాలదాసరి బ్రహ్మరాక్షసునకు తన కైశికీ గాన ఫలమును దానముగా నొసగి ఆతని తరింపజేసెను. కనుక ఇచట దానవీరము” అని తెలిపారు. దీనిని బట్టి గోసంగి ఎలియాస్ మాలదాసరి ఉరఫ్ దళిత దాసరి, దానవీరుడని అర్థం అవుతున్నది. ఆముక్తమాల్యదలోని మాలదాసరి కథను బెనారస్ పట్టుచీరగా విశ్వనాథ పేర్కొన్నారని ‘తెలుగులో భక్తి కవిత్వం సామాజిక విశ్లేషణ” చేసిన డా॥ పిల్లల మర్రి రాములు తెలిపారు.

దానవీరుడైన గోసంగి ఆముక్త మాల్యదలో ఎట్లా చిత్రించబడ్డాడు అనేది ఆసక్తిని కలిగించే విషయం.

**మాలదాసరికథ :–** వామనావతార రూపుడైన హరి నివసిస్తూ ఉన్న పుణ్యాశ్రమానికి మూడామడల దూరానగల ఒక గ్రామంలో ఒకానొక చెప్పరాని జాతివాడైన భక్తుడున్నాడు. ‘కలడొకరుండు పేరుకొనగాని కులంబు’ అనే మాటను మాలదాసరిగా పేర్కొన్నారు

వేదము వేంకటరాయశాస్త్రి. ఆ భక్తుడు ఎంతో భక్తి శ్రద్ధాసక్తులు గలవాడు. ప్రతినిత్యం బ్రాహ్మముహూర్తంలో లేచి మంగళకైశికీ రాగంతో ఎంతో శ్రావ్యంగా హరిని గూర్చి గానం చేసేవాడు. శ్రీవామనమూర్తి నివసించిన దివ్యదేశమునకు అరవమున 'కురుంగుడి' అనే పేరుందని సంజీవని వ్యాఖ్య వివరిస్తోంది.

**దాసరి చరిత :-**

**జాత్యుచిత చరిత్రమ మఃత్రీత్యర్థం బూఁది తనదు హృదయము శుచితా**
**నిత్యంబుగఁ ద త్తను సాంగత్యము మసిపాత మానికంబై యొదుగన్"**

భగవంతుని ప్రీతికొరకు తనమాల జాతికి ఏర్పడిన ధర్మమే ఆచరిస్తూ, మనస్సును ఎప్పుడూ శుచిగా ఉంచుకుని జన్మతః తనకు లభించిన దేహంతో 'మాణిక్యానికి చుట్టిన మసిపాత గుడ్డవలె' ఏ దోషానికి తావివ్వకుండా జీవయాత్ర సాగిస్తున్నాడు. అతనిది నిర్మలబుద్ధి. నిశ్చలచిత్తం. 'జాతి' అనే పదానికి 'చండాలజాతి' అనే అర్థమే చెప్పారు వేదం. చండాల జాతికి ఉచితమైన లేదా తగినదైన పని ఏమిటో అదే చేస్తున్నాడట. అదికూడా భగవంతుని సంతోషము కోసం మనసు మాణిక్యమే కాని దేహం మసిపాత. మసిగుడ్డలో చుట్టిన మాణిక్యానికి ఏ నలుపు అంటనట్లుగా ఉచితమైన నడవడికను కలిగి ఉన్నాడు. ఎక్కడా వర్ణధర్మ అతిక్రమణకు పాల్పడటం లే దా దాసరి.

**దాసరి రూపురేఖలు :-** చమురంటిన తోలు చొక్కా, టెక్కియు (టోపి) శంఖు చక్రాలు కలిగి, ఇత్తడితో చేయబడిన కుండలాలు ధరించి, జింక కొమ్ములు, అలుగులు మొగిలిమాకులగొడుగు, గుర్రపువెంట్రుకలతో తయారు చేయబడిన విసనకర్ర, తోలుతిత్తి, చిట్టితాళాలు, చంకనబుట్ట, మెడలో తులసివేర్లు, ముఖాన తెల్లని పంగనామాలు, జోడమ్ము భగవంతుని పాదుకలు, ఎరుపు దేరుచున్న దృష్టులు, పసుపుపొడిగల తోలుసంచి ధరించి ఉండేవాడు. చిట్టితాళములు చంకలో వ్రేలాడే బుట్టకు అప్పుడప్పుడు నడకచేత తగిలి శబ్దిస్తూ ఉండేవి. వీటితో కూడినవాడై ఆ స్వామిని కొలిచేందుకు వస్తుండేవాడు. ఆ దాసరిని "సురియాళు వైష్ణవుండు" అన్నాడు కవి. ఈ మాటకు అర్థం "విష్ణుభక్తుడైన యా మాలవాడు" (మాలదాసరి యనుట) అన్నారు వ్యాఖ్యాత దాసరికి అన్ని గుణాలు మంచివే. అతడు సాధువులవంటి ఆచరణ గలవాడు. అతనిది చండాలేతరశీలత. అతడు తన చెక్కిళ్ళవెంట ఆనంద బాష్పాలు ప్రవహిస్తూ ఉండగా కీర్తనలు భక్తిపారవశ్యంలో పాడేవాడు. తనబరువులన్నీ దించి నిలువునా పులకించి చాండాలికను మీటుతూ, రాళ్ళు కరిగి నీరైపోయేట్లు గానంచేస్తూ తాండవమాడేవాడు. ఎండ, గాలి, ఆకలి అనేది కూడా ఎరుగకుండా మైమరచి మధ్యాహ్నమయ్యేంతవరకు నాట్యమాడేవాడు.





**దాసరి తీర్థం గ్రహించే పద్ధతి :-** తీర్థ ప్రసాదాలను ఆ దాసరి ఎట్లా గ్రహించే వాడో ఈ పద్యం తెలుపుతుంది.

**అట్లు దడవుగఁగొల్చి సాష్టాంగ మొఱఁగి**
**గర్భమంటపిఁగడిగిన కలఁక జలము**
**లోని ఱాతొట్టి నిండి కాలువగఁ జాఁగి**
**గుడి వెడలి వచ్చునది శూద్రుఁ డిడఁగగ్రోలి**

గర్భగృహాన్ని కడిగిన మలిన జలముచేత గుడిలోపలి రాతితొట్టి నిండగా, అది కాలువగా పారి గుడి వెలుపలికి వచ్చేది. దానిని ఎవరో ఒక శూద్రుడు ఇవ్వగా త్రాగేవాడు. బ్రాహ్మణులు మొదలైన వారికి అర్చకుడే పాదోదకము ఇస్తాడు. చండాలుడు కనుక అర్చకుడివ్వడు. అది కలక నీరు కదా! అంటే వేదము వేంకటరాయశాస్త్రి 'భక్త్యతిరేకముచే కలఁకయు అతి ప్రియమే అగును. అంటూ సమర్థిస్తారు.

**దాసరి ముఖ్యజాతిఁగని వైదొలగుట :-** పరమ భాగవతుడైన ఆ దాసరి బ్రాహ్మణాది ఉత్తమ జాతివారు కనిపించిన వెంటనే దూరముగా వైదొలగిపోయేవాడు. ఉత్తమ జాతి తనని బహిష్కరిస్తున్నదా? తానే ఆ జాతిని ఎండ, గాడ్పు అనే ఆలోచన రానీయకుండా ఎంతసేపయినా భగవత్ప్రసాదము తనకంటే ముందుగా ఉత్తమ జాతులవారికి పంపకము అయ్యేవరకు ఓపికగా కనిపెట్టుకుని ఉండేవాడు. త్రివర్ణేతర జాతులలో ఎవరైనా తనశీలానికి, నడవడికకు సంతోషించి కరుణచేత ప్రసాదము పెట్టేవారు. ఆ ప్రసాదమును కిన్నెరపై పెట్టించుకుని వారిని తాకకుండా, వారు తనను తాకకుండా స్వీకరించేవాడు. ఆ ప్రసాదమును పెట్టినవారికి విధేయ పూర్వకముగా నమస్కరించి, దానిని అందుకుని, ఆ ప్రసాద దాత ఇచ్చిన తీర్థమును సేవించేవాడు. తన చండాల జన్మముచేత సంప్రాప్తించిన అధమత, అస్పృశ్యతల వల్ల ఆ దాసరి గుడి వెలుపలే ఉండిపోయేవాడు. గుడివెలుపల అంటే ఎక్కడ? తూపరాణికడ అంటే గుడిలోపలి నీరు బయటకు వెళ్ళేందుకు ఏర్పాటున్న తూముదగ్గర. అక్కడ నుండే బహిరావరణ ప్రదక్షిణ చేసి ప్రొద్దెక్కుతూ ఉండగా నిజపక్కణంబునకు పోయేవాడు ఈ 'నిజపక్కణంబు' అనే మాటకు కూడా వేదంవారు 'మాలవాడ' అనే అర్థమే ఇచ్చారు.

ఈ కథ చదివిన ఏ దళితకవికైనా మొదట ఆగ్రహమే వస్తుందను కుంటా. ఆ దాసరిది బహిష్కృత భక్తి అనాలా లేక వెలివాడ వాసిని బ్రహ్మరాక్షసుడికి ముక్తిని

ప్రసాదించిన దివ్యశక్తి అనాలా? మంగళకైశికీ రాగ మహిమ అనాలా అనే సంశయం కలుగుతుంది. ఇటువంటి సంశయ గ్రస్తతలోనికి సుధాకర్ జారుకోదలచుకోలేదు. దాసరికథను హృదయ దఘ్నంగా ఇంకించుకున్న కవి సుధాకర్ ఏమంటున్నాడు?

**ఒక విషాద శతాబ్దంలో జీవించినవాణ్ణి**
**ఒక అంధకార యుగంలో**
**అస్పృశ్యతను అనుభవించినవాణ్ణి**
**పేర్కొనడానికి**
**వీలు లేని కులంలో పుట్టినవాణ్ణి**
**ముట్టుకోవడానికి ఇష్టపడని మురికి జలాన్ని**
**ఐదు వందల సంవత్సరాలుగా**
**హైందవలోక అవమానితుణ్ణి**
**అనుమానితుణ్ణి**
**అభిమానవంతుణ్ణి” అని ప్రకటిస్తున్నాడు.**

ఈ స్వాభిమాన ప్రకటనతో ఏ పరంగాను విభేదించే అవసరం ఎవరికైనా కలుగుతుందేమో తెలీదు. కవిగా, గోసంగి కవితా పరంగా సుధాకర్‌లో విభేదించేందుకేమీ లేదుకానీ, తానూ విభేదిస్తూ, విరోధిస్తూ కూడా నిలబడుతున్నాడు. “ప్రతిసారి ఎదుటివాడి రూపంలో। ఛండాలుడే కనిపిస్తే। దుఃఖంతో పక్కకి తొలగిపోలేం కదా” అంటూ తాను ఎదురుపడుతూ ఉన్నాడు. మనిషిని మనిషిగా చూడని, మనిషిని కులంగా తప్ప చూడని వ్యవస్థని తిరస్కరిస్తున్నాడు. ఇది తనకు తగని వ్యవస్థని, తనని బ్రతకనీయని వ్యవవస్థే ఇదిఅని అంటున్నాడు. అయితే గోసంగి కవితగానీ, మాలదాసరి కథగాని ఎన్నో పాతాళ ప్రశ్నలను సంధిస్తున్నాయి.

**గోసంగి కవితలో –**

**“నేను మాణిక్యాన్నే**
**కానీ మసి గుడ్డలో దాచబడ్డాను**
**నేను సాటి మనిషినే**
**కానీ అంటరాని గడ్డలో పుట్టాను**
**విహ్వల విషాద**
**వివర్ణయుగంలో విధివంచితుణ్ణి**
**వేదం గుర్తించని మహాత్ముణ్ణి”** అంటూ





దళితాత్మగౌరవ ప్రకటన చేస్తున్నాడు. కవిగా సుధాకర్ చంద్రికలను వెదజల్లుతాడనుకుంటే చంద్రనిప్పులు చెరుగుతున్నాడు. దళితకవిత్వం ‘గోసంగి’ కవితతో మరోదశలోకి ప్రవేశించబోతున్నదనడానికి తొలి ఆనవాళ్ళు ఇందులో కనిపిస్తాయి. దీనిలో వ్యక్తమైన ఆవేదన, ఆక్రోశం తన స్వీయానుభవంలోది కాదు. 16వ శతాబ్దానికి చెందిన ప్రబంధంలోని  దాసరిపాత్రతో తాను సహానుభూతి చెందుతున్నాడు. ఆ పాత్రలో తాదాత్మ్యమూ పొందుతున్నాడు. తనకూ, మాలదాసరికీ భేదమేమీ లేదని గ్రహించాడు. ఆ పాత్రను తనయందు ఆరోపించుకుని ఆ పాత్రకు తానే స్వరధారణ చేస్తున్నాడు. దాసరి పాత్రగా తాను పరివర్తితమూ, పరివర్ధితమూ అయిన మేరకు ఈ తీర్ఘ కవిత విస్తరించింది. గతంతో జరిపే వర్తమాన సంభాషణ ఇది. ఇదొక దుస్సహబాధ, దుర్భరవేదన. భరించలేని, భరించకూడని వ్యథ. ఈ కవి ఇక్కడ క్షుభితుడూ, కుపితుడు. పరిమాణంలో ఇది అంత దీర్ఘమైందేమీ కాదు. ఇదొక సుదీర్ఘ చరిత్రకు, సంస్కృతి, సాహిత్యం, మతం, కళారంగాల్లో కొనసాగివస్తున్న కులాధిక్య సంస్కృతిపై ప్రకటించే నిరసన.

ఈ కవిత కేవలం ఒక కథ మీదే ఆధారపడి సాగినట్లు అనిపించినా, అది బహు పార్శ్వాలకు విస్తరించింది. ఆ కథతో పాటు మనచుట్టూ దట్టంగా అల్లుకు పోయిన భావజాలం గురించి బిగ్గరగానే మాట్లాడుతుంది.

ఇటు గోసంగికానీ, అటు దాసరికథగానీ హఠాత్తుగా ఆగిపోయేవి కావు. ముగింపు ఉన్నవీ కావు. ఇవి రెండూ ముగింపు తెలియని వాచకాలు.

మరి విష్ణువును ఎంతో భక్తి శ్రద్ధలలో సేవించే ఆ దాసరి ఏమయ్యాడు అనే ప్రశ్న సహజంగానే కలుగుతుంది.

**అద్దమరే యద్దాసరి। యద్దండ బిడాలగాహి తాలయ కృకవా**
**కూద్దండ రవము విని చను। ప్రొద్దాయె నటంచు బాడఁబోవుచు ద్రోవన్**

ఒకనాటి అర్ధరాత్రి ఆ దాసరి తన సమీపంలోని ఒక ఇంటిలోకి పిల్లి చొరబడగా కోళ్లు కూశాయి. ఆ కూతలు తొలిప్రొద్దు కోటకూతలని భావించి వెంటనే లేచి హరిని కీర్తించేందుకు బయలుదేరాడు. ఆ దాసరి మంగళకైశికీ గానానికే బయలు దేరాడు. చీకట్లో దారితప్పి ఒక బ్రహ్మరాక్షసి బారిన పడ్డాడు. ఆకలితో ఆవురావురు మంటున్న రాక్షసుడు దాసరిని తినదలచాడు. ఆ దాసరికి రాక్షసుడి భీకర పోరు జరిగింది. చివరకు దాసరి పట్టుబడ్డాడు సరే నేను గుడిముందు గానం చేసినచ్చాక తిను’ అని మనవిచేశాడు. రాక్షసుడు అంగీకరించలేదు. తత్త్వబోధచేసి ఒట్టుపెట్టుకుని చివరకు ఒప్పించి, గుడిదగ్గర

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=308**